మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

శుక్రవారం 8 మార్చి 2024 పేజీలు 8

చిల్లర మాటలు మాట్లాడితే..

# తస్మాత్ జాగ్రత్త

- ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యాలు తగవు
- సీఎం రేవంత్‌రెడ్డిపై ఫైర్
- బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు డికె అరుణ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే మరోసారి ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వస్తారు అని బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు డికె అరుణ అన్నారు. ప్రధాని మోడీ చరిస్మ చూసి ఓర్వలేక అనుచిత వ్యాఖ్యాలు చేయడం తగదు అన్నారు. గురువారం జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒక పక్క పెద్దన్న అంటూనే మరో పక్క మోడీ కెడి అంటున్నారు. ఇది ముఖ్యమంత్రికి తగదు అన్నారు. మహబూబ్‌నగర్ ప్రజావేదిక సభలో సిఎం రేవంత్ రెడ్డి అసహనానికి గురై ప్రధానిపై అనుచిత వ్యాఖ్యాలు చేశారు అని, వారికి దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీల వాగ్దానాలు అమలు చేసి తీరాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌లో రేవంత్‌రెడ్డే మరో ఎక్‌నాత్‌షిండే అవచ్చు అని అనుమానం వ్యక్తం చేశారు. గతంలో కెసిఆర్ కూడా అహంకార పూరిత మాటలు మాట్లాడి నేడు ఎక్కడ ఉన్నారో చూశాము అన్నారు. పాలమూరు అభివృద్ధి జరిగింది మావల్ల... పాలమూరు యూనివర్సిటీకి వంద కోట్లు, హైవేలు, విద్యాలయాలు, రైల్వేస్టేషన్ల అభివృద్ధి, రైల్వే లైన్లు కనబడడం లేదా? బిజెపి ప్రభుత్వంపై దుశ్ప్రచారం చేస్తే మైలేజీ వస్తుందని కలలు కనడం మానుకోవాలి అన్నారు. రేవంత్ రెడ్డి వారి పార్టీ అభ్యర్థి ఇద్దరు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ వాసులే అని ఇక్కడికి వచ్చి నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు అన్నారు. పాలమూరు-రంగారెడ్డి కోసం తాను ఆనాడు పోరాటం చేసి జిఓ తీసుకొచ్చాను అని పేర్కొన్నారు. తెలంగాణలో 12 స్థానాల్లో బిజెపి గెలవడం ఖాయం అన్నారు. విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కొండయ్య, సత్యం, కృష్ణవర్ధన్ రెడ్డి, క్రిష్టియ నాయక్, అంజయ్య, కోస్గి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద బీజేపీ పాలన

# దేశానికి ప్రమాదం

సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు డా. వంశీ చందర్ రెడ్డి



**పాలమూరు మేజర్‌న్యూస్:** మతోన్మాద బీజేపీ పాలన దేశానికి అత్యంత ప్రమాదకరమని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు కాంగ్రెస్ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీధర్ రెడ్డి అన్నారు. ఇండియా కూటమితోనే దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని పేర్కొన్నారు. గురువారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఆల్మాస్ ఫంక్షన్‌హాల్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇండియా కూటమిలో భాగమైన

మిగతా 2లో

# ఓటింగ్ శాతం మరింత పెంచేలా కృషి చేయాలి

- ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది - జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్




**నాగర్‌కర్నూలు, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది అని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో మహిళా ఓటర్ల శాతం మరింత పెరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల మైదానంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఓటర్ల చైతన్య కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రంగోలి, ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 84 శాతం ఓట్లు పోల్ అయ్యే లక్ష్యాన్ని కలెక్టర్ నిర్దేశించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఓటింగ్ ప్రక్రియకు జిల్లా యంత్రాంగం అన్ని పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 83 శాతం పోలింగ్ నమోదుఅయి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని అయితే గత పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం 62 శాతానికి దాటలేదని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 83 శాతానికి చేరుకునేలా కృషి చేయాలని మహిళా సంఘాలకు కలెక్టర్ పిలుపునిచ్చారు. స్పష్టమైన పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేశామన్నారు. ఏ కార్యక్రమం విజయవంతం కావాలన్నా మహిళ ప్రధాన పాత్ర పోషిస్తుందని, ఈ మేరకు మహిళ ఓటర్లు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని మంచి నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. 18 ఏళ్లు దాటిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా దరఖాస్తు చేసుకొని నమోదు కావాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలన్నారు. అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాల్లో కూడా ప్రజా తీర్పుకు అనుగుణంగా అధికార మార్పిడి కోసం ఘర్షణలు తలెత్తిన చాలా సందర్భాలు ఉన్నాయని, భారత ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పుకు లోబడే అధికారం మార్పిడి జరుగుతుందని, భారత ప్రజాస్వామ్యం అత్యంత శక్తివంతం అయిందని ప్రతి ఎన్నికల సందర్భంగా ఇది నిరూపితమైందని కలెక్టర్ తెలిపారు. ఓటు అనేది భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వీప్ రాష్ట్రస్థాయి నోడల్ అధికారి భవాని శంకర్ మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత పవిత్రమైందని మహిళలు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలను విరివిగా నిర్వహించాలని సూచించారు. రంగోలి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన ముగ్గురికి బహుమతులను జిల్లా కలెక్టర్ ప్రధానం చేశారు. శ్వేతకు మొదటి బహుమతి రేవతి రెండో బహుమతి, సల్మా మూడో బహుమతులను గెలుచుకున్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. 'భారత దేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకుంటామని ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి స్వీప్ నోడల్ అధికారి భవాని శంకర్, జిల్లాస్థాయి స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేసు, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, మున్సిపల్ కమిషనర్ నరేష్, మెట్మా మేనేజర్ శ్వేత, డిపిఎం అరుణదేవి, మహిళా సంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రసాద్ స్కీం భవనాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్



**గద్వాలప్రతినిధి, మేజర్‌న్యూస్:** అలంపూర్ శ్రీజోగులాంబ బాల బ్రహ్మేశ్వర దేవాలయ లంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాద్ స్కీం భవనాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అన్నారు. గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీనగర్ నుంచి వర్చువల్ గా 'స్వదేశీ దర్శన్'లో భాగంగా ప్రసాద్ స్కీం భవనాన్ని ప్రారంబించి జాతికి అంకితం చేశారు, గద్వాల ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు కేంద్ర పర్యాటక శాఖ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్, అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభ దృశ్యాన్ని ఎల్.ఈ.డి స్క్రీన్ ద్వారా వీక్షించారు. దేశంలో రూ. 6400 కోట్లతో 53 ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభించారు. కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్లో పర్యాటక అభివృద్ధిలో భాగంగా ప్రసాద్ స్కీం భవన నిర్మాణానికి రూ.38 కోట్లు నిధులతో భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు ఉద్దేశించిన ప్రసాద్ పథకందేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తూ టెంపుల్ టూరిజంను పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. మూడుఎకరాల స్థలంలో భక్తుల కోసం అన్నదాన సత్రం, అధునాతన వంటగది, ఓపెన్ ఎయిర్ థియేటర్, వసతి భవనం, స్నానాల గదులు, దేవాలయం నుండి పర్యాటకుల వసతి భవనం వరకు సీసీ రోడ్డు, కార్ పార్కింగ్ ఇలాంటి ఎన్నో సౌకర్యాలను దేవాలయానికి వచ్చే భక్తుల కోసం అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 90 శాతం పనులు పూర్తయినవని, మిగతా పని 10 శాతంపనులు పురోగతిలో ఉన్నాయని, వీటిని త్వరగతిన పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఏఓ వీరభద్రప్ప, జోగులాంబ ఆలయ ఈఓ పురేందర్, కేంద్ర టూరిజం అధికారి ప్రవీణ్ కుమార్, చీఫ్ ఇంజనీర్ వెంకటరమణ, జిల్లా అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.



## మతోన్మాద బీజేపీ పాలన దేశానికి ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎం.బాలనరసింహ, కార్యక్రమంలో సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కే.విజయరాములు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, నారాయణపేట జిల్లా కార్యదర్శి సిహెచ్ కొండన్న, వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు ఇందనూరు బషీర్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పరమేష్ గౌడ్, షాద్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పర్వతాలు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ మహబూబ్నగర్ నియోజకవర్గ కార్యదర్శి పి.సురేష్, వివిధ జిల్లాల జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అల్వాల్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ కార్యదర్శి అబ్రహం దేవరకద్ర నియోజకవర్గ కార్యదర్శి అమర జ్యోతి, నారాయణపేట నియోజకవర్గం కార్యదర్శి వెంకటేష్, నాయకులు డి రాము బిఆర్ విల్సన్ శంకర్ నాయక్ రాబర్ట్ భాస్కర్ , నరసింహ శెట్టి ప్రజానాట్యమండలి కళాకారులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## నేడు లింగాలలో సత్యహరిచంద్ర నాటక ప్రదర్శన

**లింగాల, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నేడు లింగాలలో ఆధ్వర్యంలో సత్యహరిచంద్ర సంపూర్ణ నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు విశ్రాంత సైనికుడు ఇల్లెందుల వెంకటయ్య, నల్లగొండ పెంటయ్య ,కొండ్రెడ్డి అశోక్ తెలిపారు. మరుగున పడుతున్న సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా కళాకారులకు చేయుత అందిస్తున్నట్టు తెలిపారు. నాటక ఉత్సవాలను ప్రోత్సహించి భవిష్యత్ తరాలకు అందించుట గాను శివరాత్రి పర్వదినం భక్తుల జాగరణ సందర్భంగా ఈ నాటక ప్రదర్శన ఉంటుందని వెల్లడించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని కంబలాపూర్ గ్రామంలో కే రామచంద్ర రెడ్డి మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కంబాల పూర్ గ్రామం చేరుకొని కే రామచంద్రారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పి మృతుడి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కంబాలపురం ఎంపీటీసీ ఎల్ల స్వామి యాదవ్ మండల అధ్యక్షులు రాములు యాదవ్ మండల ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, పెబ్బేరు మండల అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి , బైరవని శ్రీనివాసులు ప్రతాప్ రెడ్డి , రాముడు యాదవ్, ఆటో రమేష్ యాదవ్, చటమోని రాజకుమార్, ఈశ్వరయ్య, వెంకటేష్ సాగర్, మొగులయ్య, తాతయ్య, గురువయ్య నాయక్, వడ్ల వెంకటయ్య, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి




**ఊర్కొండ, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్విని యోగం చేసుకో వాలని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు అభిషేక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. నేతాజీ యువజన సంఘం ఉపాధ్యక్షుడు శ్రీశైలం, ప్రమోద్.మహమూద్ శ్రీకాంత్, చిరంజీవి, అరుణ్, వినయ్, రాకేష్, ప్రణీత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురి మృతిపట్ల సంతాప వ్యక్తం చేసిన జిల్లా మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములో వివిధ కారణాల వల్ల మృతి చెందిన పలువురి పార్థీవ దేహాలకు మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యమిచ్చి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి అప్పుల బాధలు బరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. అదేవిధంగా ఆంకుర్ గ్రామానికి చెందిన దామోదర్ రెడ్డి అనారోగ్యంతో మరణించారు. రాంనగర్ కాలనీకి చెందిన మనోహర్ గౌడ్ తండ్రి సుధాకర్‌గౌడ్ మరణించారు. బి.ఆర్.యస్ పార్టీ తరపున నివాళులు అర్పించి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. శ్రీధర్ వెంట పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, పుట్టపాక మహేష్, ప్రవీణ్, విట్టా శశివర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నారయణ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి ఉన్నారు.

# శివరాత్రి రోజు సెలవు దినాలు రద్దు చేయడం దుర్మార్గం

- హిందూ వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న తెలంగాణ ప్రభుత్వం
- రంజాన్ సందర్భంగా ప్రత్యేక సెలవు దినాలు ప్రకటిస్తూ జీవోలు జారీ
- మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వ తీరు
- శివరాత్రికి సెలవు దినాలు కొనసాగించకపోతే రాష్ట్ర వ్యాప్తంగానిరసనకు సిద్ధం
- విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి

**మక్తల్,మేజర్ న్యూస్ :** హిందువులు అత్యంత పరమ పవిత్రంగా ఆరాధించే శివరాత్రి రోజు తెలంగాణ ప్రభుత్వం సెలవు దినాలను రద్దు చేస్తూ జీవో జారి చేయడం దుర్మార్గమని విశ్వహిందూ పరిషత్ మండిపడింది. కైలాస నాథుడు శివుడి కి అత్యంత ప్రీతిపాత్ర మైనటువంటి రోజు శివరాత్రి. పచ్చి మంచి నీళు కూడా ముట్టుకోకుండా శివరాత్రి రోజు ఉపవాస దీక్షలు చేపట్టడం.. రాత్రంతా కంటిమీద రెప్పవాల్చకుండా జాగరణ చేయడం.. మరుసటి రోజు శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించాక ఉపవాస దీక్షలు విరమించడం హిందూ సంప్రదాయం. అయితే శివరాత్రి పర్వదినం, మరియు మరుసటి రోజు కూడా యధావిధిగా గత ప్రభుత్వాలు సెలవు దినాలు కొనసాగించాయి. కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో హిందూ వ్యతిరేక ప్రభుత్వం కొనసాగుతున్నందున హిందువులపై కక్ష సాధింపు చర్యలు ప్రారంభమయ్యాయని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పంచాయతీరాజ్ ఉద్యోగులందరూ కూడా సెలవు దినాలలో కూడా విధులు నిర్వహించాలని ప్రభుత్వం జీవో జారీ చేయడం అత్యంత దుర్మార్గమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పండరీనాథ్ , ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ శివ రాములు గురువారం అన్నారు ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే వెనక్కి తీసుకొని, శివరాత్రి పర్వదినం సందర్భంగా యధావిధిగా ప్రకటించిన సెలవు దినాలను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. హిందువులకేమో ఉన్న సెలవు దినాలను కూడా రద్దు చేస్తూ విధులకు హాజరుకావాలని జీవోలు జారీ చేయడం.. మరోవైపు రంజాన్ సందర్భంగా ముస్లింలకు ప్రత్యేక సెలవులు ప్రకటిస్తూ నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న హిందూ వ్యతిరేక విధానాలకు నిదర్శనం కాదా..? అని వారు ప్రశ్నించారు. రాజ్యాంగ విరుద్ధంగా హిందువులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని విశ్వహిందూ పరిషత్ నేతలు హెచ్చరించారు. హిందువులకు ఒక విధానం.. ముస్లింలకు మరో విధానం అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తీరును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించి తీరాలని వారు తెలంగాణ ప్రజలను కోరారు. రాజ్యాంగ గౌరవాన్ని మంట కలుపుతూ.. మతాల మధ్య చిచ్చుపెట్టే విధమైన జీవోలు జారీ చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత మాత్రం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి 7, 8, 9 తేదీలలో పంచాయతీరాజ్ విభాగం అధికారులు శివరాత్రి సెలవు దినాలను రద్దుచేసి విధులకు హాజరు కావాలని విడుదల చేసిన జీఓ ను వెంటనే నిలిపివేసి, యధావిధిగా సెలవులు కొనసాగించాలని డిమాండ్ చేశారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్రంలో లక్షలాదిమంది భక్తులు శివమాల ధరించారని, వారందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో పూజల్లో నిమగ్నమయ్యారని, అదేవిధంగా శివ క్షేత్రాలను దర్శించుకునే క్రమంలో ఏర్పాట్లు కూడా చేసుకున్నారని వారు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినాల రద్దు ప్రకటిస్తూ జీవో తీసుకురావడం వల్ల శివ స్వాములతో పాటు శివ భక్తులు హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సెలవులు కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## కృష్ణ సాగర్ చేస్తున్న సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి - డీఎంహెచ్వో జయచంద్ర



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఆపద సమయంలో స్పందించి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 30 యూనిట్ల రక్తాన్ని సేకరించి బ్లడ్ బ్యాంకుకు అప్పగించి మానవత్వం చాటిన మానవతవాది కృష్ణసాగర్‌చేస్తున్న సేవలుచిరస్థాయిగా నిలిచి పోతాయని డీఎంహెచ్వో జయచంద్ర కొనియాడారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని డాక్టర్ చైతన్య గౌడ్ సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షులు చీర్ల కృష్ణ సాగర్ కు తెలపగా తక్షణమే స్పందించి సాగర్ స్నేక్ సొసైటీ సభ్యులను, స్నేహితుల ద్వారా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 30 యూనిట్ల రక్తాన్ని సేకరించి బ్లడ్ బ్యాంకు కు అప్పగించారు. డాక్టర్ చైతన్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి సమయంలో మహిళలకు రక్త ప్రవాహం ఎక్కువగా ఉంటుందని, రోడ్డు ప్రమాదాలు జరిగితే తగినంత రక్తం నిల్వలు లేవని తెలుపగా వెంటనే స్పందించిన సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చీర్ల కృష్ణ సాగర్ స్నేక్ సొసైటీ సభ్యులను, స్నేహితుల ద్వారా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలతో కలిసి గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, 30 యూనిట్ల రక్తాన్ని బ్లడ్ బ్యాంకుకు అప్పగించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎంహెచ్‌వో జయచంద్ర, ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్, ప్రముఖ న్యాయవాది హేమ వర్ధన్ రెడ్డి, రెడ్ క్రాస్ ఎంసి మెంబర్ గోనూరు యాదగిరి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్, డాక్టర్ చైతన్య గౌడ్, న్యాయవాది హేమవర్ధన్ రెడ్డి, గోనూరు యాదగిరి, స్నేక్ సొసైటీ సభ్యులు జింక మోహన్, చిలుక కుమార్, గోపాల్, సాయి, దేవేందర్, రక్తదాతలు పాల్గొన్నారు.

## ఆర్థికశక్తిగా భారత్ ఎదగాలంటే మరోసారి మోడీ ప్రధాని కావాలి - బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రపంచ మూడవ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగాలంటే మరోసారి మోడీ ప్రధాని కావాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ పేర్కొన్నారు. గురువారం కొత్తకోట పట్టణంలో మన కోసం మోడీ కోసం మనం, మరొకసారి మోదీ ప్రభుత్వం డిజిటల్ ప్రచార రథాలను జిల్లా అధ్యక్షులు డి. నారాయణ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో 25 కోట్ల మంది పేదలను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ దని, మోదీ హామీ ఇస్తే తప్పక నెరవేరుస్తాడని కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు హామీ ఇచ్చి నెరవేర్చాడని, అయోధ్య రామాలయం నిర్మాణానికి హామీ ఇచ్చి నెరవేర్చాడని, ముస్లిం మహిళలకు త్రిబుల్ తలాక్ చట్టం రద్దు తీసుకొస్తానని హామీ ఇచ్చి నెరవేర్చాడని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చేస్తానని మాట ఇచ్చి నెరవేర్చాడని, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి పాలనకు వ్యతిరేకంగా అవినీతి లేని పాలన కొనసాగిస్తానని హామీ ఇచ్చి దాన్ని విజయవంతంగా అమలుపరుస్తున్నాడని, కరోనా మహమ్మారితో అతలాకుతలమైన దేశ ప్రజలకు ఉచిత కరోనా వ్యాక్సిన్ తో జీవితాలు నిలబెట్టిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కే దక్కిందని, కావున హామీ ఇస్తే తప్పక నెరవేర్చే ప్రధాని నరేంద్ర మోడీకి మరొకసారి అవకాశం ఇవ్వాలని తద్వారా భారత ఆర్థిక శక్తిని ప్రపంచంలోనే మూడవ ఆర్థిక శక్తిగా నిలబెట్టే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, ఏ.సీతారాములు, ఆర్.వెంకటేశ్వర్రెడ్డి, పి.విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాసమోని సాయిరాం, కొత్తకోట పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ నవీన్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యువ మోర్చా నాయకుడు రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకుంటపల్లిలో బోనమెత్తిన మహిళలు : ఘనంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి పల్లకి సేవ



**లింగాల, మేజర్‌న్యూస్:** కొత్తకుంటపల్లి గ్రామంలోని నెల్లికొండపై వెలిసిన భ్రమరాంబికా మల్లికార్జున స్వామివార్ల ఉత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం శివ గురుస్వామి మాజీ సర్పంచ్ పర్వతాలు ఆధ్వర్యంలో మహిళలు బోనం ఎత్తారు. అదేవిధంగా 41 రోజులపాటు శివ దీక్ష స్వీకరించిన శివ స్వాములు పల్లకి సేవా ఊరేగింపు నిర్వహించారు. అందంగా అలంకరించిన బోనం కుండలను తలపై ధరించిన మహిళలు, యువతులు, బాలికలు భ్రమరాంబిక అమ్మవారి బోనాలను పూరవీధుల గుండా ర్యాలీ నిర్వహించి గ్రామ దేవత అయిన బొడ్రాయి అమ్మవారి దర్శనం అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు. అదేవిధంగా అందంగా అలంకరించిన పల్లకిలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఉత్సవ విగ్రహాలను ఉంచి మేళతాళాల మధ్య శివ స్వాముల భక్తి గీతాలు శరణు ఘోషతో గ్రామ పురవీధుల గుండా సాగిన శోభయాత్ర గ్రామ శివారులోని నెల్లికొండ వెలిసిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయానికి చేరుకొని సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శివ స్వాములు, మహిళలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## రాష్ట్ర మైనారిటీ కార్పోరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కోత్వాల్ ను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** గురువారం హైదరాబాద్ లో మైనార్టీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మన మహబూబ్నగర్ ముద్దుబిడ్డ ఒబేదుల్లా కొత్వాల్ ప్రమాణ స్వీకారానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా సీనియర్ నాయకులు ఒబెదుల్లా కోత్వాల్ ను మైనారిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా నియమించినందుకు పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే నాయకునికి పదవి దక్కింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగ్లా రవీందర్ బాబర్ బంక మల్లేష్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు తీగలపల్లి వెంకటేష్ రాఘవేందర్ శ్రీనివాస్ తదితరులు సన్మానించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**పాలమూరు మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రం వెంకటేశ్వర కాలనీలోగల డ్యూరోకిడ్స్ స్కూల్లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారు. డీఈఓగా జెడన్, కరస్పాండెంట్ గా శామ్యూల్ పాల్, ప్రిన్సిపాల్ గా లిప్పిక, ఉపాధ్యాయులుగా దేవాన్ష్, ఆదిత్య, దేవాన్షి, తనిష్క, వేదాన్షి, నైమిష ఆద్యలు, అసిస్టెంట్‌గా విలియమ్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టైటస్ రాజేందర్, ప్రిన్సిపాల్ శ్రీగౌరి, ఉపాధ్యాయులు హుమేరా, లలిత, శిరీష, సంధ్య, అలివేలు, ఉష, భార్గవి పాల్గొన్నారు.

## పాలమూరు ప్రజా దీవెన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### - యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** పాలమూరు ప్రజా దీవెన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని యూత్ కాంగ్రెస్ నవాబ్ పేట మండల అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. నవాబ్‌పేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు జనంపల్లి సైనికులకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.సమాచారం లోపం వలన కొంత అలజడి ఏర్పడిన విషయం తెలిసినదే అట్టి విషయాన్ని జనంపల్లి దుష్యంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తదుపరి కార్యక్రమంలో ఇలాంటి సమస్య తలెత్తకుండా చూస్తానని భరోసా కల్పించాడు. నాయకులు కానీ కార్యకర్తలు కానీ మీకు కలిగిన అసౌకర్యానికి క్షమించగలరని తెలిపారు. పదేళ్ల అధికారంలో లేకపో యినా కార్యకర్తలను పార్టీని ఎలాంటి నష్టకష్టాలు లేకుండా కాపాడుకుంటుందని అన్నారు.

## మధ్యంతర భృతి పెంచాలని పిఆర్సి కమిషన్ చైర్మన్ శివశంకర్‌కు ఆల్ మీవా సంఘం వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** ఉద్యోగుల మధ్యంతర భృతి పెంచాలని తెలంగాణ ఆల్ మేవా సంఘం అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ ఆధ్వర్యంలో గురువారం పిఆర్సి కమిషన్ చైర్మన్ కు బి ఆర్ కే భవన్ లో వినతి పత్రం అందజేశారు. మధ్యంతర భృతి ని తక్షణమే 25 శాతం పెంచాలని, ఈ కుబేర్ వ్యవస్థను రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల సప్లమెంటరీ బిల్లులన్నీ ట్రెజరీ ద్వారానే చెల్లింపులు చేయాలని కోరారు. సిపిఎస్ ను రద్దు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే ఉద్యోగ ఉపాధ్యాయులకు. మెరుగైన అదనపుఅలవెన్స్ అందజేయాలని, ఆరోగ్య కార్డులను ఉచితంగా పంపిణీ చేయాలని, యాంత్రిక పదోన్నతిని 5 ఏండ్లకు తగ్గించాలని వివరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆల్ మే వా పెన్షనర్ యూనిట్ రాష్ట్ర అధ్యక్షులు జావేద్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి తఖియూద్దీన్, అహ్మద్ ఉన్నారు.

## జనతా గ్యారేజ్ తరపున పదో తరగతి ఎగ్జామ్స్ రాస్తున్న విద్యార్థులకు క్లిబోర్డు మరియు పెన్నులు వితరణ

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలానికి చెందిన ఆర్మీ ప్రకాష్ ఏర్పాటుచేసిన జనతా గ్యారేజ్ తరపున పదవ తరగతి ఎగ్జామ్స్ రాస్తున్నవారికి క్లిబోర్డ్ మరియు పెన్నులు వితరణ చేయడం జరిగినది. వితరణకు సహకరించిన వారు జనతా గ్రూప్ సభ్యులు వారి యొక్క సహకారంతో వితరణ జరిగినది. రమేష్ 100 ప్యాడ్లు మరియు 200 పెన్నులు ఇవ్వడం జరిగింది.

# ఈనెల 17న పార్లమెంట్ స్థాయి మైనార్టీల సమావేశం

### - రేవంత్ రెడ్డి ముస్లిం వ్యతిరేకి - రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్



**పాలమూరు మేజర్‌న్యూస్:** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం వ్యతిరేకి అని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం పార్లమెంట్ బీఆర్ఎస్ ముఖ్య మైనార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో ముస్లింకు చోటు ఇవ్వక పోవడం దారుణం అన్నారు. ఒక ముస్లిం నాయకుడికి ఎమ్మెల్సీగా నియామకం చేసి మంత్రివర్గంలో తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ చేయలేదని ఆరోపించారు. ఇటీవలే మోదీని పెద్దన్నగా పిలవడంతో ముస్లిం వర్గాల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేక రావడంతో మహబూబ్ నగర్ లో జరిగిన సభలో మోదీని విమర్శించినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎంస్థాయిని మరిచి కేసీఆర్ పట్ల అనుచితంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రక్షణశాఖకు సంబంధించి భూముల గురించి గతంలో కేసీఆర్ పలుసార్లు మోదీకి విన్నవించినా పట్టించుకోలేదని, కాని రేవంత్ రెడ్డి ఒక్కసారి మోదీ ని కలిస్తినే ఆ భూముల సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీఎం అయినప్పటికీ ఆయన సిద్ధాంతాలు మాత్రం బీజేపీవేనని ఎద్దేవాచేశారు. రేవంత్ రెడ్డి కీ సీఎం కుర్చి పోతుందనే భయం పట్టుకుందని, అందుకోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మైనార్జీలు అండగా 'ఉంటారని, మన్నె శ్రీనివాస్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని తెలిపారు. ఈనెల 17వ తేదీన జిల్లా కేంద్రంలో పార్లమెంట్ స్తాయి మైనార్టీల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సీనియర్ నాయకులు ఎండి. సలీం, మోసీన్, పొన్నకల్ మహమూద్, అబ్దుల్ వహాబ్, సుల్తాన్ పాల్గొన్నారు.

# పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

### - బాలానగర్ ఎంపీడీవో శరత్ చంద్ర బాబు
### - ఎంపీఓ విజయ కుమారి జిల్లా ఉత్తమ మహిళ ఉద్యోగిగా ఎన్నిక కావడం శుభ పరిణామం
### - ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులకు, మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులందరికీ సన్మానం



**బాలానగర్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహబూబ్ నాగర్ జిల్లాలో ఉత్తమ మహిళ ఉద్యోగిగా ఎంపికైన బాలానగర్ మండల పంచాయతీ ఆఫీసర్ విశ్లవత్ విజయ్ కుమారి ఎంపిక కావడం శుభపరిణామం అని బాలానగర్ ఎంపీడీవో శరత్ చంద్రబాబు పేర్కొన్నారు. జిల్లా ఉత్తమ ఉద్యోగినిగా ఎంపికైన సందర్భంగా గురువారం ఈ మెరకు బాలానగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఎంపీ ఓ విజయ్ కుమారికి ప్రత్యేక సన్మానం చేశారు. అలాగే మహిళా పంచాయతీ కార్యదర్శులకు ఆఫీసు సిబ్బందికి అందరికీ ప్రత్యేకంగా సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు. ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్, పంచాయతీ కార్యదర్శులు ఆంజనేయులు, నరేష్, బాసు రాథోడ్, వినయ్ గౌడ్, దశరథ్, లోక్నాథ్, అనిల్ కళ్యాణి, జ్యోతి, అనిత పుష్పలత, విజయలక్ష్మి, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ అధికారులందరూ పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మిగిలి పోయిన సీట్ల బర్తి కోసం విద్యార్థులకు అవగాహన




**బిజినపల్లి మేజర్‌న్యూస్:** మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి ఆదేశానుసారం గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మండల పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 6,7,8,9 తరగతిలో గురుకులాల్లో మిగిలి పోయిన సీట్ల కోసం ప్రవేశాలకై ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి %దీూఎ రాజు% ప్రవేశ పరీక్షకు విద్యార్థులు పెద్ద సంఖ్య లో ఆన్లైన్లో అప్లై చేసుకొని పరీక్ష హాజరై మంచి ఫలితాలు సాధించి గురుకులాల్లో ప్రవేశం పొందాలని గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురుకుల పాఠశాలలో చదవడం ద్వారా నాణ్యవంతమైనటువంటి విద్యను అందించడంతోపాటు చక్కటి హాస్టల్ వసతి కూడా ఉచితంగా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు, ప్రేమ్ కుమార్, హుస్సేన్, రాజు, అశోక్ చారి, వీరితోపాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించిన జిల్లా కోర్టు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళాదినోత్సవం పురస్కరించుకొని గురువారం, నాగర్ కర్నూల్ డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మరియు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి డి రాజేష్ బాబు మాట్లాడుతూ.. మహిళ అనేక రూపాలుగా సమాజానికి సేవనందిస్తూ సమాజ హితం కొరకు నిరంతరం శ్రమిస్తుందని అలాంటి మహిళా మనులు అందరికీ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వారి సేవలను కొనియాడుతు శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో మహిళలు నిరంతరం శ్రమిస్తూనే ఉన్నారని కుటుంబ భారాన్ని ,సమాజ హితాన్ని రెండి%శీ%టిని సమాన స్థాయిలో పోషించడంలో మహిళలకు ఎవరు సాటి రారని, మహిళలను మన భారతీయ సంప్రదాయం ఎప్పుడూ ఉన్నతమైన స్థాయిలోనే ఉంచిందని, మహిళా అభ్యున్నతే , సమాజ అభ్యున్నతిగా భావిస్తామని కుటుంబ విలువలను పెంపొందించడంలో మహిళ పాత్ర కీలకమని అన్నారు. అనంతరం డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ సబితా మాట్లాడుతూ... అన్ని రంగాలలో మహిళలు తమ వంతు కర్తవ్యాన్ని పోషిస్తున్నారని, గృహిణిగా, వ్యాపారవేత్తలుగా, ఉపాధ్యాయులుగా, ప్రభుత్వ అధికారులుగా, న్యాయమూర్తులుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా,తల్లిగా ,అక్కగా, చెల్లిగా, అమ్మగా ఎన్నో పాత్రలను విజయవంతంగా పోషిస్తున్నారని, అభివృద్ధి భాగస్వామ్యంలో ముందుకు వెళ్లడంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని, మహిళల సేవలను కొనియాడారు. మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను, కోర్టు మహిళా సిబ్బందిని న్యాయమూర్తులు శాలువా మెమొంటోలతో సత్కరించారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మమత, ఎక్సైజ్ సూపర్డెంట్ గాయత్రి, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రఘునాథరావు, సెక్రటరీ పర్వత్ రెడ్డి, న్యాయవాదులు, డాక్టర్లు , అధ్యాపకులు, పోలీస్ అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**అయిజ రూరల్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని ఉత్తనూరు గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకుడు జయన్న కలిసి సిసి రోడ్డు నిర్మాణమునకు భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ప్రోద్భలంతో ఈ గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని మన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టి త్వరితగతిన పనులు మొదలవుతున్నాయని మరోసారి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా కాంగ్రెస్ విజయకేతనం వేసేలా మనం కృషి చేయాలని ఇలాంటి సిసి రోడ్లు గల్లి గల్లికి వేయించుకునేలా మనం కాంగ్రెస్కు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజల మండల అధ్యక్షుడు జయన్న ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాముడు, ఏసన్న, సంజన, పరమేశ్, రవిబాబు తదితరులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నేడు పాలెంలో మహా శివరాత్రి పర్వదిన వేడుకలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** పాలెం గ్రామంలో శ్రీ అలార్మెల్ వేంకటేశ్వర స్వామి దేవాలయం అనుబంధంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి శివాలయం నందు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 8న శుక్రవారం రోజు మహాశివరాత్రి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సి.హెచ్. రంగారావు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజ చార్యులు తెలిపారు. మాట్లాడుతూ బ్రాహ్మణులచే శుక్రవారం నాడు తెల్లవారుజామున బజాభజం త్రీలతో కొలువుమేలం,హారతి అనంతరం ఏకరుద్రభిషేకాలు, అర్చనలు, సాయంత్రం వరకు జరుగుతయని తెలిపారు. సాయంత్రం7 గంటల నుండి 8వరకు సామూహిక కుంకుమార్చన, రాత్రి 8 గం, నుండి 9:30గం,, వరకు శివపార్వతుల లీలా కళ్యాణం, అనంతరం భక్తులచే కోలాటాలు, బోళాశం కరుని లీలలను గూర్చిన సినిమా ప్రదర్శన, రాత్రి 10 గంటనుండి తెల్లవారు జామున 4 గంటల వరకు ఉంటుంది. రాత్రి12:00 గంలకు లింగోద్భవ అభిషేకం, ప్రత్యేక ప్రత్యేక పూజలు ఉంటాయని తెలిపారు. ఈ ప్రాంతంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నలని కోరారు.

## ఎస్సీ విద్యార్థులు ఉన్నత చదువులకు దరఖాస్తు చేసుకోవాలి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా యందు 2024-25 విద్యా సంవత్సరమునకు గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం క్రింద ఎస్సీ విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుటకు దరఖాస్తు చేసుకోవాలసినదిగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి యం. శ్వేతా పియదర్శిని ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం క్రింద ఎస్సీ విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుటకు ఆర్థిక సహాయం అందించుటకు టోఫెల్/గ్రే/జిమెట్/ఐఈఎల్టిఎస్ లో నందు ఉత్తీర్ణత సాదించిన వారు యు.కె., యు.ఎస్. ఏ, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్, ఫ్రాన్స్, నూజిలాండ్ మరియు సింగపూర్ దేశాలలో పేరొందిన విశ్వ విద్యాలయలలో చదువుటకు దరఖాస్తు చేసుకోవలసినదిగ కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈపాస్.సీజీజీ.జీవోవి.ఇన్ వెబ్సైట్లో ఈ నెల 31లోగా సంబందిత ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవలసినదిగా తెలిపారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ ఉచిత కోచింగ్ దరఖాస్తుకు గడువు పొడగింపు

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** టి.ఎస్.పి.ఎస్.సి గ్రూప్-1 ప్రిలిమ్స్ ఉచిత శిక్షణకు కోచింగ్ దరఖాస్తుకు గడువు తేదిని పొడిగిస్తున్నామని జోగులాంబ గద్వాల బి.సి.స్టడీ సర్కిల్ సంచాలకులు టి. ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల్ కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో బి.సి.స్టడీ సర్కిల్ నందు టి.ఎస్.పి.ఎస్.సి గ్రూప్-1 ప్రిలిమ్స్ ఉచిత శిక్షణకు డిగ్రీ అర్హత కలిగిన జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ నెల 12న సా. 5 గంటల లోగా మొదటి రైల్వే గేట్ దగ్గర గల బి.సి.స్టడీ సర్కిల్, జోగులాంబ గద్వాల్ కార్యాల యంలో నేరుగా దరఖాస్తు చేసుకోవలన్నారు. ఈ నెల 9, 10 తేదీల్లో కూడా బి.సి.స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడు తుందని అన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల యొక్క కుటుంబ వార్షిక ఆదాయం రూ.5లక్షలు మించరాదని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల యొక్క యస్.యస్. సి. ఇంటర్, డిగ్రీ, క్యాస్ట్, లేటెస్ట్ ఆదాయం, ఆధార్ కార్డ్, 2 ఫోటోలు తీసుకొని నేరుగా బి. సి. స్టడీ సర్కిల్ లో దరఖాస్తు చేసుకోవలన్నారు. అభ్యర్థుల ఎంపిక విధానం రిజర్వేషన్, డిగ్రీ లో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందన్నారు. అమలులో ఉన్న నిబందనల ప్రకారం స్టడీ మెటీరియల్ అందిస్తామని, మరిన్ని వివరాల కోసం ఫోన్: 08546-293022, 99085 60268 నంబర్ లకు సంప్రదించాలన్నారు. లేదా గద్వాలలోని టి.టి.యన్. బిల్డింగ్, పాత యల్.ఐ. సి.ఆఫీసు, మొదటి రైల్వే గేట్ దగ్గర ఆఫీసు వేళలలో సంప్రదించాలన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** అంతరా తీయ మహిళా దినోత్స వాన్ని గురువారం కలెక్టర్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ మహిళల ద్వారకేక్‌ను కట్ చేయించారు. జిల్లా కలెక్టర్ అధికారులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపివారికి శాలువలతో సత్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, వారి హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చైతన్యం కావాలి : రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ.రాములు



**పాలమూరు మేజర్‌న్యూస్:** మహిళలపై జరుగుతున్న వేధింపులు మనిషివేతలకు వ్యతిరేకంగా మహిళలు చైతన్యం కావాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో మహిళల సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన జిల్లా సదస్సు లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలో పురాణాల కాలము నుండి నేటి వరకు మహిళలు అన్ని రంగాలలో వివక్షత కు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలను చైతన్యవంతం చేసి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.మహిళలను వంట, ఇంటి పని, పిల్లలు కనే యంత్రాలుగానే చూస్తున్నారే తప్ప వారిని ఆత్మగౌరవంతో చూడడం లేదన్నారు.వ్యవసాయ రంగంలో నూటికి 40 శాతం మంది పనిచేస్తున్నారని తెలిపారు. వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని అన్నారు. స్త్రీ పురుషులు ఒకే దగ్గర పని చేస్తున్న పుడు వేతనంలో తేడా ఎందుకని ప్రశ్నించింది కమ్యూనిస్టులే అన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వి పద్మ గారు మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలు మనుధర్మ శాస్త్ర ప్రకారం నడుచుకోవాని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. వేసుకున్న బట్టలు, తిం డి కట్టుబాట్లు సంస్కృతిపై కాషాయ పాలకులు దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని మార్చి పేదలు, దళితులు, మహిళల హక్కులు అణిచివేయాలని చూస్తుందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాగితాలకే పరిమితం చేశారని విమర్శించారు. ఆ సంఘం రాష్ట్ర నాయకులు లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, ఉపాధ్యక్షులు టంకర రాములు, పుష్ప, భార్గవి, భారతమ్మ, మంగమ్మ, దేవి, వసంత పాల్గొన్నారు.

## మహిళా శక్తిని చాటి చాటాలి : ప్రిన్సిపాల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. పాపిరెడ్డి






**పాలమూరు మేజర్‌న్యూస్:** మహిళా శక్తిని సమాజానికి చాటి చెప్పాలని, మహిళను గౌరవించే సంస్కృతిని మన ఇంటి నుండే మొదలు పెట్టాలని ప్రిన్సిపాల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి పాపిరెడ్డి అన్నా రు. మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని గురువారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి పాపిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంవత్సరంలో ఒకరోజు మహిళా దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందని, ప్రతిరోజు పనిచేస్తున్న కార్యాలయాల్లో, ఇళ్లలో మహిళలను గౌరవించుకోవాలన్నారు. సమాజంలో మహిళకు అత్యంత ప్రాధాన్యత ఉందని, సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడంలో మహిళ పాత్ర కీలకమన్నారు. ఎస్సీ ఎస్టీ కోర్టు జడ్జి ఆర్ శ్రీదేవి, ఫ్యామిలీ కోర్టు జడ్జి చంద్రకళ, ఫాస్ట్ ట్రాక్ కోర్టు జడ్జి వై పద్మ, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సూరంపూడి శ్రీదేవి, మొబైల్ కోర్టు జడ్జి ఏ చైతన్య, ఎక్సైజ్ కోర్టు జడ్జి హరికుమార్, మూడవదనపు జూనియర్ సివిల్ జడ్జి జై నిహారిక, నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే భావన, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

## అతడే ఒక సైన్యం తానే ఒక ప్రభుత్వమై తాను ఉంటున్న గ్రామానికి రోడ్డు వేసిన సుధాకర్ గౌడ్



**అయిజ మేజర్‌న్యూస్:** జోగులాంబగద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న చిన్నతంద్రపాడు గ్రామంలో నివసించే సుధాకర్ గౌడ్, సీనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని అందుకేనేమో వీరాభిమాని కాబట్టే మంచితనం మనసున్న వ్యక్తిగా ప్రజల మనసులు కొల్లగొడుతున్నాడు తాను చేసే మంచి పనులతో ప్రజల నుండి మన్ననలు పొందుతున్నాడు. ప్రభుత్వంతో పోరాడి దరఖాస్తులు ఇచ్చి విసిగివేజారిన సుధాకర్ గౌడ్ ప్రజలు పడుతున్న కష్టాలను చూసి ఆ రోడ్డు గుండె ప్రయాణించాలంటేనే బెంబెలుతున్న ప్రజలకు రక్షణ కవచంగా మారి సొంత ఖర్చుతో రోడ్డును బాగు చేస్తున్న సుధాకర్ గౌడ్ ఇప్పటికీ నాలుగు సార్లు రోడ్డుకు మరమత్తులు చేస్తూ ఏ ప్రభుత్వం సహాయం ఆశించకుండా సొంత ఖర్చులతో తాను తన ఫ్యామిలీ పోషించుకోవడానికి ఉంచుకున్న డబ్బులతో ప్రజలకు సేవ చేస్తున్న సుధాకర్ గౌడ్ ని చూసి మేము నాయకులము అని చెప్పుకొని ప్రతి ఒక్కరు సిగ్గుపడాలని ఐజ మండల ప్రజలు అనుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే ఐజ మండలం చిన్న తాంద్రపాడు గ్రామానికి చెందిన సుధాకర్ గౌడ్ తన గ్రామానికి వెళ్లే దారి అధ్వానంగా గుంతలమయంతో ఉందని ప్రభుత్వానికి చాలాసార్లు దరఖాస్తులు ఇచ్చుకున్నారు రోడ్డు వేసి మా గ్రామానికి మంచి మార్గం చూపాలని స్థానిక శాసనసభ్యులైనటువంటి మాజీ ఎమ్మెల్యేకు పలువురి అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకపోయింది. పైగా ఆ గుంతలలో అంబులెన్స్లు పేషెంట్స్ ను తీసుకొని వెళ్లే లోపు పేషెంట్లకు జరగవలసిన నష్టం జరిగిపోయేది. చాలామంది ద్విచక్ర వాహనదారులు కూడా ఆ రోడ్డు ద్వారా గాయపడ్డారు. ఇలాంటి సంఘటనలు చూసిన సుధాకర్ గౌడ్ మనసు చెల్లించిపోయి ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో ఎవరిని సహాయం కోరకుండా మరమ్మత్తులు చేస్తూ వచ్చారు ఈ మనమత్తుల పనులు సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సందర్భంగా పలువురు సోషల్ మీడియా వారు ముందుకు వచ్చి పలు సహాయం చేస్తాం మీకు అనిన వద్దు అని మీ దగ్గరలోని పేదవారికి సహాయం చేయండి అని లేదా మీరే ప్రజలకు నేరుగా సహాయం చేయండి అని చెప్పేంత గొప్ప మనసున్న వ్యక్తి సుధాకర్ గౌడ్. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధికారులు తమ మనస్సాక్షికి బుద్ధి చెప్పుకొని ఇకనుండి అయిన మా గ్రామానికి స్థిరంగా ఉండే తారు రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇలాంటి మంచి పనులు చేసే వారికి సహకరిద్దాం అని గ్రామస్తులు అన్నారు.

## అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టు స్థలాలను పరిశీలించిన అధికారులు



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్ మరియు కర్ణాటక రాష్ట్రం,యాద్గిరి జిల్లా కలెక్టర్ %ఖ%.సుశీల, ఎస్పీ %+%.సంగీత లు సంయుక్తంగా రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ లను వాటికి అనువైన స్థలాలను పరిశీలించారు. ముందుగా ఎక్లాస్ పూర్, ఏర్రమన్ను గుట్ట, జలాల్ పూర్, చెగుంట, ఉజ్జెల్లి, కృష్ణ బ్రిడ్జి, కర్ణాటక బార్డర్ లో ఉన్న చెక్ పోస్ట్ ల స్థలాలను పరిశీలించి త్వరలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అధికారులు తెలిపారు. లోక్ సభ ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు,మద్యం బంగారం ఇతర విలువైన వస్తువుల రవాణా జరగకుండా చెక్ పోస్టు ఏర్పాటు చేసి పక్బందీగా తనిఖీలు నిర్వహించాలని అధికారులు తెలిపారు. అలాగే చెక్ పోస్ట్ ల దగ్గర పోలీస్ తో పాటు ఇతర శాఖల అధికారులు ఉండి తనిఖీలు చేయాలని, చెక్ పోస్ట్ లో ఉండే అధికారులకు తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే చెక్ పోస్ట దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తనిఖీలు నిర్వహించే సమయంలో సీసీ కెమెరాల ద్వారా రికార్డ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలో ఇరు రాష్ట్రాల అధికారులు తమ తమ పరిధిలో పకడ్బందీగా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో %ఋూ% ఎన్ లింగయ్య, యద్గిరి %ఋూ% అరుణ్ కుమార్ కౌర్, %వీ=ూ% లు, సిఐ లు రామ్ లాల్, బగవంత్ రెడ్డి, చంద్ర శేఖర్, %ూ×% వెంకటేశ్వర్లు, నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**నర్వ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని నర్వ ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్.ఎం. మల్లేష్ ఆధ్వర్యంలో 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్ గా నిఖిత, డీఈవోగా నవీన, ఎంఈఓ గా లక్ష్మీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా రిహాన, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా జ్యోతి వ్యవహరించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమెంటోలను, బహుమతులను అందజేశారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



**తిమ్మాజీపేట, మేజర్ న్యూస్:** తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాంలో గురువారం హమాలీలు ఘనంగా మహిళ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం. మహిళ ఉద్యోగస్తులను పూలమాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై బాలేశ్వరి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. మహిళలను తమ ఇండ్లలో ఏ విధంగా అయితే గౌరవిస్తారో బయట కూడా మహిళలను అదే విధంగా గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ విజయలక్ష్మి ఎక్సైజ్ ఎస్సై బాలిఈశ్వరి మహిళ ఎక్సైజ్ కానిస్టేబుళ్లు ప్రశాంతి భీమమ్మ ఏఎస్ఓ మధు కానిస్టేబుల్ బాలయ్య ఆశీర్వాదం సిబ్బంది ఇలియాస్ వేణు హమాలీలు కిరణ్ రవి నాగయ్య వెంకటయ్య పెద్దిరెడ్డి శేఖర్ కృష్ణ సాయిలు రావినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ సంత బజార్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కలెక్టర్గా ఏం వెంకటేష్, డిఈఓగా చైతన్య, ఎంఈఓ అలేఖ్య, కాంప్లెక్స్ హెచ్ఎం గాఅశోక్, పాఠశాల హెచ్చంగాఅఖిలేష్, మొత్తం 31 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా నిర్వహించారు, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ ఉమేష్ కుమార్, మాధవి, సిఆర్పి మరాఠి నారాయణ, వెంకట్ రాములు వివిధ పాఠశాలఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ కెంచే బాల్రాజ్, ఉపాధ్యాయులు ఏం శ్రీనివాస్, పుష్పలత,సౌజన్య, స్రవంతి,మల్లికల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని పంచదేవ్ పహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు కలెక్టర్ గా అక్షిత, డీఈవోగా నిఖిల్ కుమార్, యంఈవోగా త్రివేణి హెచ్ఎంగా రాఘవేంద్ర, పీఈటీలు ఆకాశ్, జయనందు ఉపాధ్యాయులుగా అఖిల, నయోమి, నర్సింగమ్మ, లావణ్య, రాజశ్రీ, సంగీత, కుసుమ ప్రియా, మహేశ్వరి, పవిత్ర, తిరుమలేష్, నితీష్, ఆకాశ్, పవన్, శ్రీ పాదు ఉపాధ్యాయులైన విద్యార్థులు తమ తరగతి గదులలో పాఠాలను చక్కగా బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి, ఉపాధ్యాయురాలు లక్ష్మీ , అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ, మరియు ఎస్ఎంసి చైర్మన్ మొగులప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాఠశాల ముస్తాపేట ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్బంగా కలెక్టర్ గాబిందు% ఐజూ% గాభానుప్రకాష్ ,ప్రధానోపాధ్యాయులుగా కళ్యాణ్, ఉపాధ్యాయులుగా విద్యార్థులు చక్కటి ప్రదర్శనలుతో అలరించారు.ఇట్టి కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు %చీ%.నర్సిములు, ఉపాధ్యాయులు శంకర్ చారి మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## నా బండి ఉద్యోగులపై హరీష్ రావు వ్యాఖ్యలు సరికావు : పిఆర్టియు తెలంగాణ

**పాలమూరు మేజర్ న్యూస్ :** రైతుబంధు ఆపి ఉద్యోగులకు జీతాలు ఇస్తారా అని మాజీ మంత్రి శ్రీ హరీష్ రావు మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందని రైతులకు రైతుబంధు ఇవ్వాలనడం తప్పు కాదు కానీ ఉద్యోగస్తులకు వేతనాలు చెల్లించొద్దనడం, ఆలస్యం చేయమనడం సరైన పద్ధతి కాదని పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మరికంటి బాలరాజు విజయభూషణ్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు.పది సంవత్సరాలు పాలించిన గత ప్రభుత్వం ఉద్యోగస్తులకు వేతనాలను సరైన సమయానికి ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగులు అవస్థలు ఎదుర్కొనవలసి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వా నిర్వాకం వల్ల సిబిల్ స్కోర్ దెబ్బతిని బ్యాంకులు లోన్లు కూడా ఇవ్వలేని పరిస్థితికి వచ్చిందన్నారు.ఇప్పటికైనా ఉద్యోగస్తుల పట్ల మాజీ మంత్రివర్యులు హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

## బౌరాపురంలో చెంచుల పండుగ ప్రారంభం





**లింగాల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నల్లమల లోతట్టు అడవి ప్రాంతమైన అప్పాపూర్ చెంచు పెంట గ్రామ పంచాయతీ పరిధిలో గల బౌరాపురం చెంచుపెంటలో మహాశివరాత్రి పురస్కరించుకొని చెంచు సంస్కృతి సాంప్రదాయాలతో నిర్వహించుకునే చెంచుల పండుగ గురువారం ఘనంగా ప్రారంభమైంది. అధికారికంగా ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా నిర్వహిస్తున్న మూడు రోజుల జాతర ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల నుండి ఆదివాసి చెంచులు,గిరిజనేతరుల భక్తులు వస్తుండడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు దగ్గరుండి చర్యలు తీసుకుంటున్నారు. ప్లాస్టిక్ వినియోగించ కుండ పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. ఆలయ అలంకరణ, విద్యుదీకరణ, వైద్య సేవలు, 108, ఫైరింజర్లు తాత్కాలిక మరుగుదొడ్లు తాగునీటి సౌకర్యం తదితర మౌలిక కల్పించారు. ఫలహాబాద్ చౌరస్తా పుల్లయ్యపల్లి, బౌరాపురం, చెంచుపెంటలలో తాగునీటి ట్యాంకులను ఏర్పాటు చేశారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బలరాం నీటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. అంతేకాకుండా రోడ్డు మరమ్మత్తులను పూర్తి చేసి అప్పాపూర్ చెంచుపెంట అటు నుంచి బైరాపురం వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ప్రభుత్వం కల్పించింది. ప్రవేట్ వాహనాలు వెళ్లేందుకు అవకాశం కల్పించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అటవీ పోలీస్ శాఖ సమన్వయంతో పర్యవేక్షిస్తున్నారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు, మార్గమధ్యంలో పెంటల వద్ద వైద్య కేంద్రాలను





ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చర్యలను ఏర్పాటు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. ప్రభుత్వ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేసి అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారు. శివరాత్రి నాడు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు చెంచుల సంస్కృతి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు చెంచుల ఆటపాట ,శివనామ స్మరణ, జాగరణ సాంప్రదాయ నృత్యాలు ఉంటాయని నిర్వాహకులు వెల్లడించారు. 8న ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు అల్పాహారము, 11 గంటలకు భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం నిర్వహించ ఉన్నారు. అమ్మవారు స్వామివారికి ప్రత్యేక పూజలు, మైసమ్మ అమ్మవారి కి శాంతి పూజలతో ఉత్సవాలు ముగిస్తాయని తెలిపారు. జాతర ఏర్పాట్లను అప్పాపూర్ చెంచు పెంట పరిధిలోని చెంచు కుల పెద్దలు, అధికారులు,చెంచు నాయకులు పర్యవేక్షణ చేస్తున్నారు. తొలి ఘట్టంగా గురువారం ఒంటి వీరన్న స్వామికి చెంచు పూజారులు పూజలు నిర్వహించారు. అనంతరం అప్పాపూర్ నుంచి బౌరాపురం వరకు భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించిన ఎద్దుల బండి పై ఊరేగిస్తూ బౌరాపురం దేవాలయానికి చేర్చారు. మహాశివరాత్రి నాడు శివపార్వతుల కళ్యాణానికి అన్ని ఏర్పాటు చేశారు. చెంచుల సౌకర్యార్థం ప్రత్యేకంగా బస్సులు నడుపుతూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో వివిధ ప్రాంతాల నుండి చెంచులు భారీ ఎత్తున తరలిరావడంతో చెంచు పెంటలలో పండుగ వాతావరణం నెలకొన్నది.

## ముగిసిన ఎన్టీఆర్ జిడిసి ఉమెన్కప్ 2023 – 24 పోటీలు



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** వారం రోజులపాటు ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఎన్టీఆర్ జిడిసి ఉమెన్ కప్ 2023 – 24 క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి. క్రీడా పోటీలలో ఆర్ట్స్ ,కామర్స్ ,కంప్యూటర్ , సైన్స్ 49 గ్రూపులకు చెందిన 524 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వాలీబాల్ ,కబడ్డీ, కోకో ,షటిల్ ,చెస్, క్యారమ్స్ ,టేబుల్ టెన్నిస్ ,అథ్లెటిక్స్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు . వారం రోజులపాటు జరిగిన ఈవెంట్లలో ఫైనల్ పోటీలు జరిపి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సమావేశానికి జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. ఓటమి అనేది గెలుపుకి తొలి మెట్టన్నారు విద్యార్థి దశలో క్రీడల్లో రాణించటం ద్వారా ఉన్నత స్థాయి క్రీడాకారులుగా ఎదగాలన్నారు. చదువుతోపాటు ఆటలకు సమ ప్రాధాన్యత నివ్వాలన్నారు. క్రీడలకు ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యం ఇస్తుందన్నారు క్రీడల్లో రాణించేవారు. ఏ రంగంలోనైనా విజయాలు సొంతం చేసుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యతో పాటు క్రీడారంగంలో కూడా ప్రోత్సహించాలి చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రహించాలని కోరారు. వారం రోజులపాటు జరిగిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో కూడా పాల్గొనాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయని శారీరక ,మానసిక దృఢత్వం క్రీడల ద్వారానే సాధ్యమవుతుం దన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ ,విద్యార్థులు వారి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించటం ద్వారా మాత్రమే సంపూర్ణ వికాసం సాధ్యమవుతుందని క్రీడలు జీవితంలో భాగం కావాలన్నారు విద్యార్థి దశనుండే ఆటలను అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కాలేజీలో కేవలం కొన్ని ఈవెంట్లకు మాత్రమే శిక్షణ ఇస్తుండగా ఇకనుంచి బాస్కెట్బాల్ టెన్నిస్ ఫుట్బాల్ స్విమ్మింగ్ తదితర క్రీడాంశాల్లోనూ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామని కొత్తగా ఇవ్వదలచిన శిక్షణ వ్యవహారాలను జిల్లా యువజన క్రీడల అధికారితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

## ఓపెన్ కబడ్డీ పోటీలను ప్రారంభించిన పర్ధిపురం కౌన్సిలర్ శ్రీరాములు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబా గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధి లోని పర్దిపురం లో మహా శివరాత్రి సందర్భంగా పర్ధిపురం గ్రామ పంచాయితీ సాధన సమితి ఆధ్వర్యంలో పురుషుల ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ ను కౌన్సిలర్ శ్రీరాములు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్ నిర్వాహకులు రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ కబడ్డీ క్రీడా అనేది మన గ్రామీణ క్రీడ, దేశానికి ఈ క్రీడలో ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారుల్లో 90 శాతం మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారేనన్నారు. ఈ ఒరవడిని కొనసాగిస్తూ మన ప్రాంతాల నుండి కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. ఆట లో ఎంత నైపుణ్యం పెరిగినా క్రీడాకారులకు విలువ నిజాయితీ తో కూడిన ఆట వల్లే వస్తుంది. కాబట్టి క్రీడాకారులు నీతి, నిజాయితీ, సమయస్ఫూర్తి, క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. క్రీడాకారులు గెలుపు ఓటముల సమపాళ్లలో తీసుకోవాలని, సంయమనం తో వ్యవహరిస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్ధిపురం గ్రామ పంచాయితీ సాధన సమితి సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి – ఏఐటీయుసీ డిమాండ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు గత 3 నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఏఐటీయూసీ అనుబంధ సంఘాలైన నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్.హెచ్.ఎం) వివిధ విభాగా లైన సెకండ్ ఏఎన్ఎంలు, డీఈవోలు, ఎల్టీలు, ఆర్ బి ఎస్ కే సిబ్బంది గురువారం వనపర్తి డి.ఎం ,హెచ్.ఓ కు వినతిపత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు రమేష్ లు మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ లో పని చేస్తున్న డాక్టర్ నుండి క్యాంటిన్ జెంట్ వర్కర్స్ వరకు అన్ని రకాల క్యాడర్ల కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అందరికీ 3 నెలల వేతనాలు లేకపోవడంతో వీరి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 10వ తేదీ లోపు పెండింగ్ వేతనాలు అన్ని తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యోగ కార్మికులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్ ఆర్.బి.ఎస్.కే సిబ్బంది డాక్టర్ హరీష్, అనిత, కిషోర్, మతిన్, సెకండ్ ఏ.ఎన్.ఎం లు కృష్ణవేణి, సుమిత్ర ,ల్యాబ్ అసిస్టెంట్లు షాహిన్, డి.ఈ.ఓ లు మదన్, రాఘవేంద్ర, ప్రవీణ, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక పురోహితులకు సన్మానం - కరస్పాండెంట్ మరారి నారాయణ ముదిరాజ్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర్ నందు గత మూడు రోజుల క్రితం ధన్వాడ గ్రామస్తులైన సుంకు నర్సింలు ధన్వాడ, పటేల్ నర్సింలు, ధన్వాడ, మఠం చంద్రశేఖర్ మరికల్ కు సర్ సివి రామన్ అకాడమీ హైదరాబాద్ ఉమ్మడి రాష్ట్రం నుండి 350 మంది ఆధ్యాత్మిక, పురోహితులకు అవార్డు ప్రధాన ఉత్సవం జరిగింది. అందులో భాగంగా ధన్వాడ మండల వాసులైన ఈ ముగ్గురు పురస్కారం, అవార్డు అందుకున్నందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల కరస్పాండెంట్ మరాటి నారాయణ ముదిరాజ్ ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ వారిని సన్మానించడం జరిగింది. సుంకు నరసింహులుకి పురోహిత్ వైభవ విభీషణ అవార్డు, పటేల్ నరసింహులు కి సేవా వైభవ్ రత్న అవార్డు, మఠం చంద్రశేఖర్ కి పురోహిత్ వైభవ రత్న అవార్డును ప్రధానం చేశారు.

## 100 సంవత్సరాల తర్వాత స్వామివారికి మహా కుంబాభిషేకం - ధ్వజారోహణలో పాల్గొన్న ఎమ్మెల్యే






**అల్లంపూర్ మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పండుగ సందర్భంగా దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారు స్వామివారు వెలసిన ఈ పుణ్యక్షేత్రంలో నేడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ ఈవో పురేందర్ కుమార్ పాలకమండలి చైర్మన్ చిన్న కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాట్లను ఎంతో అంగరంగ వైభవంగా భక్తులకు కనువిందు చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. దక్షిణ కాశీలో పిలవబడే ఈ పుణ్యక్షేత్రంలో వెలసిన బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం పైన ఉన్న కలశాభిషేకానికి మహాకుంభాభిషేకం గత 100 సంవత్సరాల తర్వాత మహా కుంభాభిషేకం ప్రస్తుతం ఈ శివరాత్రికి చేయడం ఎంతో అదృష్టంగా భక్తులు భావిస్తున్నారు లక్షలాదిమంది ఈనెల 4వ తేదీ నుండి మహా కుంభాభిషేకం చేయడానికి అర్చకులు ప్రతిరోజు యజ్ఞం చేసి ప్రత్యేక పూజలు చేయడంతో నేడు బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ ఆలయాల పైన ఉదయం మహా కుంభాభిషేకానికి ఆలయ అధికారులు సిద్ధం చేశారు. గురువారం రాత్రి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయముందు వజారోహణాలను రంగా రంగా వైభవంగా ఆలయ అర్చకల్లు వేదమంత్రాలతో నిర్వహించారు ఈ ధ్వజారోహానికి అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మహా కుంభాభిషేకం కలశాన్ని పరిశీలించిన డి.ఎస్.పి... నేడు శుక్రవారం బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ ఆలయాల పైన ఉన్న కలశానికి మహా కుంభాభిషేకం చేయడానికి అన్ని ఏర్పాట్లను ఆలయ అధికారులు చేయడంతో శుక్రవారం రోజు జోగులాంబ గద్వాల డిఎస్పి సత్యనారాయణ అల్లంపూర్ ఎస్సై నాగరాజు స్వామి వారి అమ్మవారి గాలిగోపురాల పైన ఉన్నది కలశాన్ని పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండగా పోలీస్ బందోబస్తు, ఆర్టీసీ బస్టాండ్ నుండి ఆలయాల వరకు దివ్యాంగులకు వృద్ధులకు ప్రత్యేక ఆటోలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు వెంకటనారాయణ రెడ్డి వెంకటేశ్వర్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రేస్ వాకింగ్ జడ్జ్‌గా గద్వాల జిల్లా వాసి : సయ్యద్ హైదర్ పాష



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లా జాతీయస్థాయి రేస్ వాకింగ్ పరీక్ష ఇటీవల జనవరి 29నుంచి 31 వరకు చండీగర్‌లో నిర్వహించగా జాతీయస్థాయిలో 7వ ర్యాంకు సాధించిరేస్ వాకింగ్ జడ్జిగా ఎంపికయ్యారు జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తాలో ఉన్న పదవ పటాలం లోని సాయుధ చైతన్య పాఠశాలలో పనిచేస్తున్న సయ్యద్ హైదర్ పాషా గత జన వరిలో నిర్వహించిన జాతీయస్థాయి రేస్ వాకింగ్ సెమినార్ ప్రవేశ పరీక్ష ఫలి తాలు బుధవారం రాత్రి ప్రకటించడం జరిగింది.రేస్ వాకింగ్ సెమినార్ జాతీ యస్థాయిలో 7వ ర్యాంక్ ఉత్తీర్ణత సాధించి జిల్లాకు పేరు తేవడం గర్వకారణం అని గద్వాల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బీసన్న కార్యదర్శి సతీష్ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి జితేందర్ డి వై ఎస్ ఓ డాక్టర్ బి.ఎస్ ఆనంద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు యుగంధర్ సాగర్. సాయుధ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాషావలి,ఉపాధ్యాయులు అభినందిం చారు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంకట రాములు సహాయ కార్యదర్శి నగేష్ బాబు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంజనేయులు అశోక్ సభ్యులు.

## డిఏ బకాయిలు త్వరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరిన పిఆర్టియు వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ప్రచార కార్యదర్శి




**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ, దూసుకుపోతుంది. అలాగే ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల కు కూడా మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన విధంగా రావాల్సిన డిఏ బకాయిలు ఎన్నికల కోడ్ రాకముందే ఇవ్వాలని, అదేవిధంగా చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉన్న జడ్పీ జిపిఎఫ్, పార్ట్ ఫైనల్ మరియు సరెండర్ బకాయిలు చెల్లించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని పిఆర్‌టియు తెలంగాణ మహబూబ్నగర్‌జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి. సోమనాథ్, ప్రచార కార్యదర్శి వడ్ల బాలరాజ్ తెలిపారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిది లోని గూడూరు గ్రామంలో గురువారం సి.సి రోడ్డు పనులను ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 5. లక్షలు నిధులతో సీసీ రోడ్డు పనులను వేస్తున్నట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఖదీర్ తెలిపారు.కార్యక్రమంలో ఓ బి సి .సెల్ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ కమలాకర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శేఖర్, మాజీ అధ్యక్షులు రఫిక్, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్లంబింగ్, రాజు, శ్రీనివాసులు, కృష్ణయ్య మండ్ల, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరారెడ్డి వర్ధంతి.వేడుకలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో నేడు మాజీ ఎమ్మెల్యే, మాజీ డీసీసీబీ చైర్మన్ కీర్తిశేషులు. వీరారెడ్డి గారి మూడవ వర్ధంతి సందర్భంగా. టిఆర్ఎస్ మండల నాయకులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించరు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పేషెంట్లకు బ్రీడ్లు, పండ్లు పంపిణీ చేసరు అనంతరం స్వర్గీయ శ్రీ వీరారెడ్డి గారి సమాధిని సందర్శించి నివాళుర్పించరు. ఈ సందర్భంగా కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నా రాజకీయ గురువు కీ”శే” శ్రీ వీరారెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా వారికి నా నివాళు లు అర్పిస్తున్నాను. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎంతో మందిని నాయకులుగా తీర్చిదిద్దిన మహొన్నత వ్యక్తి స్వర్గీయ శ్రీ వీరారెడ్డి గారని కొనియాడారు. వారి ఆశయాల సాధన కోసం కృషిచేస్తూ ఎల్లప్పుడూ వారు చూపిన మార్గంలో కొనసాగుతామన్నారు. వారు అన్నారు ఈ కార్యక్రమంలో..వివిధ ముక్క నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపూర్ బ్రిడ్జి పై రోడ్డు ప్రమాదం... - గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** ముదిరెడ్డిపల్లి గ్రామాల మధ్యలో గల జాతీయ రహదారిపై గురు వారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి దుర్మ రణం పాలయ్యాడు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. రోడ్డు మధ్య లో ఉన్న మృతదేహాన్ని బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ, రాజాపూర్ కడాల ఆంజనేయులు, పోలీసులు, జిఎంఆర్ సిబ్బంది రాజాపూర్ గ్రామ పంచాయతీట్రాక్టర్‌లో జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సీఎంను సన్మానించిన మహిళా అధ్యక్షురాలు అనిత



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సొంత గ్రామమైన రంగారెడ్డి గూడా గ్రామానికి బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రావడంతో కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల మహిళా అధ్యక్షురాలు అనిత సీఎం రేవంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తాను కలవడం ఎంతో సంతోషంగా ఉందని, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే మల్లురవి తదితరులను అనిత సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## పేకాట స్థావరం పై టాస్కోఫోర్స్ పోలీసుల దాడులు



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో కొంత మంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా టాస్కోఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురు వ్యక్తుల పట్టుకొని వారి వద్ద నుండి 3,200/-, 3 సెల్ ఫోన్స్,పేక ముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఈ సందర్భంగా మగనూరు ఎస్సై %వీణ% అబ్దుల్ ఖాదర్ గారు మాట్లాడుతూ పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు జి. వెంకటయ్య, కొత్త పల్లి, పెద్దపల్లి శంకరప్ప, కొత్తపల్లి, మంగలి సురేష్ కొత్తపల్లి కి చెందిన ముగ్గురు వ్యక్తుల పై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్



**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** హైదరాబాద్ హౌజ్ హౌజ్ లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఒబెదుల్లా కొత్వాల్ కి శు భాకాంక్షలు తెలియజేసి, సాల్వాతో ఘనంగా సన్మానించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాతకోట మైసమ్మకు మొక్కు తీర్చుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి



**వనపర్తిటౌన్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సం ఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టి మొదటి సారి వనపర్తి జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా గురువా రం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ పాతకోటలోని కోట మైసమ్మ దేవాలయంలో పీసీసీ డెలిగేట్, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్ తో కలిసి అమ్మవారికి మొక్కు చెల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని, వనపర్తి అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అమ్మవారిని మనసారా వేడుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాతకోట లోని యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుద్రారం రాంరెడ్డి భార్య దశధినఖర్మలో ఎంపీ

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని రుద్రారం గ్రామరామ్ రెడ్డి భార్య గతవారం రోజుల కిందట మరణించింది. గురువారం రోజు దశదినకర్మలో మహబూబ్నగర్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాంరెడ్డి భార్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కోఆర్డినేటర్ కృష్ణయ్య గౌడ్ టిఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ వెంకటరమణ యాదవ్. రాజశేఖర్ రెడ్డి జై కృష్ణారెడ్డి ఆర్ కృష్ణారెడ్డి. ఈసూరి నరసింహులు. జినర్సింలు. ఎస్ చందు. కే బీరయ్య తదితరులు ఉన్నారు.

## టిఆర్‌యస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిఆర్‌యస్ అధిష్టానం నవీన్ రెడ్డి పేరును ఖరారు చేసింది. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా పనిచేసిన నవీన్ రెడ్డి టిఆర్‌యస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్నారు. టిఆర్‌యస్ అధినేత కెసిఆర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్ రెడ్డిని సూచించడంతో పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మా ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్‌ని పంపండి

### - జిల్లా వైద్య అధికారులకు వినతి పత్రాన్ని అందజేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి




**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సి పాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్లు కావాలి అని గురువారం రోజున ఐజ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ప్రహ్లా ద రెడ్డి జిల్లా వైద్యాధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రహ్లాద రెడ్డి మాట్లాడుతూ ఐజ మండల ప్రస్తుత జనాభా 28 గ్రామాలకు 1,02,156 మంది జనాభా ఉన్నారు, అంతమందికి కేవలం ఇద్దరు డాక్టర్లు మాత్రమే అందుబాటులో ఉండేవారు ఈ ఇద్దరు డాక్టర్లు కూడా సరిపోక మం డల ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు ఓపి వాళ్ళు కానీ ఇన్ పేషెంట్ వాళ్ళు కానీ చాలా ఇబ్బంది పడేవారు వైద్యులు సరిగా ఉండేవారు కాక ఈ మధ్య కాలంలో అయితే ఘోరంగా ఒక్క అధికారిని మాత్రమే ఒక్క డాక్టర్ని మాత్రమే ఉంచారు ఇలా ఒక్క డాక్టరే మండల ప్రజలు మొత్తం చూడాలి అంటే అసలు సరిపోలడం లేదు గంటల తరబడి వేచి చూసే పరిస్థితి అక్కడ ఉంది రోగులు వేచి చూడలేక కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు ఇప్పటికైనా అధికారులు జిల్లా వైద్యాధికారులు మరొక డాక్టర్ను అయిజ ప్రాథమిక ఆసుపత్రికి నియమించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రహ్లాద రెడ్డి వెంట ఐజ మండల అధికారులు గ్రామ పెద్దలు ఉన్నారు.

## 10న క్రీడల పై వర్క్ షాప్

**మహబూబ్నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయంలో ఈనెల 10న ఇంటర్నేషనల్ వర్క్ షాప్ ఆన్ రీసెంట్ ట్రెండ్ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ పై వర్క్ షాపు నిర్వహిస్తున్నారు.పియు ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్టర్ ప్రొఫెసర్ పి పవన్ కుమార్, ఓఎస్డిటు విసి డాక్టర్ మధుసూదన్ రెడ్డి మరియు పిడి డాక్టర్ వై శ్రీనివాసులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయము విసి ప్రొఫెసర్ లక్ష్మీకాం త రాథోడ్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు మరియు క్రీడాకారులకు ఈ వర్క్ షాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అందుబాటులో ఉన్న వ్యాయామ ఉపాధ్యాయులు 10 న పాలమూరు విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ ఆడిటోరియంలో నిర్వహించే ఈ వర్క్ షాప్ కు హాజరు కావాలని తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలి

### - రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు -చిన్నమ్మ థామస్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సఖిసెంటర్లో ప్రతిభగల మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సఖి సెంటర్ కవిత (సీఏ) , శ్రావణి (కేస్ వర్కర్) లకు కలెక్టర్ తేజస్ నంద దలాల్ పవార్ ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ ప్రశంసా పత్రాలు అందుకున్న వారిని మనస్ఫూర్తిగా అభినందించారు. కైలాస్ సత్యార్థి ర్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సిబ్బంది కల్పన,కోమ్మ చంద్రశేఖర్, అనకొండ రాజశేఖర్, సీఏ కవిత, శ్రీలక్ష్మి, అరుణ, జ్యోతి, కేస్ వర్కర్స్ శ్రావణి ,మంజుల, రాధా ,అంజనమ్మ, పుష్ప ,జ్యోత్స్న, శేఖర్, నారాయణ, నరసింహ పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో తమదైన శైలిలో సత్తా చాటుతున్నా మహిళలు

### - దేశంలో ప్రతి ఒక్క మహిళ చదువుకొని అక్షరాస్యులు కావాలి - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్








**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదని, ప్రస్తుతం వారు అన్ని రంగాల్లో తమదైన శైలిలో సత్తా చాటుతున్నారని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. వారు అభివృద్ధి చెందినప్పుడే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని, మహిళలంతా అభ్యున్నతి పథంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలకు వచ్చిన అందరూ (స్వీప్) ఓటరు ప్రతిజ్ఞ, బేటీ బచావో బేటీ పడావో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్క మహిళ చదువుకొని అక్షరాస్యులు కావాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. సమాజంలో లింగ వివక్షను పారద్రోలాలని, అందరికీ సమానత్వం ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుందని చెప్పారు. సమాజంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరూ ముందుకు రావాలని చెప్పారు. ప్రస్తుతం దేశంలో మహిళలే అన్ని రంగాల్లో ముందంజలో రాణిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం మనదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితా కే మూర్తి కూడా మహిళలే కావడం విశేషం అని తెలిపారు. బాలికలకు చక్కటి విద్యను అందించి ప్రోత్సహించాలన్నారు. రాబోయే రోజుల్లో మన పిల్లలే గవర్నర్ లేదా కలెక్టర్ కావచ్చని చెప్పారు. అదేవిధంగా ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి మహిళ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. తోటి మహిళలకు కూడా ఓటు హక్కు ప్రాధాన్యత గురించి తెలియజేశారు. ఎన్నికల్లో ప్రతి ఓటు ముఖ్యమే అని ఓటు హక్కు బాధ్యతను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్ మాట్లాడుతూ... ఒక ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఆ ఇల్లు మొత్తానికి వెలుగు పంచుతుందని చెప్పారు. మహిళలు పురుషులతో సమానం కాదు..అంతకుమించి అని అన్నారు. డీపీఆర్వో సీతారాం మాట్లాడుతూ మాహిళలకు ఆత్మ గౌరవం ఎంతో ముఖ్యమని, అది ఉన్నప్పుడే వారు అన్ని రంగాల్లో రాణించగలుగుతారని అన్నారు. మహిళలు సమాజంలో అన్యాయాల్ని, అఘాయిత్యాల్ని ధైర్యంగా ఎదిరించాలని అన్నారు. స్త్రీలు చదువుకున్నప్పుడే దేశం ప్రగతి పథంలో దూసుకుపోతుందని అన్నారు. మహిళలు వారికి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలు మంచి ఆహారాన్ని తీసుకుని, ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూవో లక్ష్మీబాయి ప్రగతి నివేదిక చదివి వినిపించారు. డీఆర్డీవో ఉమాదేవి, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ అలివేలమ్మ, డీఎస్సీడీవో సుషిత, వైద్య కళాశాల ప్రొఫెసర్ కిరణ్మయి, ఇంకా పలువురు వక్తలు మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వేడుకల్ని పురస్కరించుకుని వివిధ శాఖల్లో ఉత్తమంగా సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు అదనపు కలెక్టర్లు ప్రశంసాపత్రాల్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో ఉమాదేవి, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ అలివేలమ్మ, స్వీప్ నోడల్ ఆఫీసర్, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, డీఎస్సీడీవో సుషిత, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, వైద్య కళాశాల ప్రొఫెసర్ కిరణ్మయి, మహిళా సంఘాలు, సీడీపీవోలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, అన్ని శాఖల మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలి : నారాయణపేట, యాదగిరి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు





**కృష్ణ మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో భద్రతా చర్యలో భాగంగా మండల పరిధిలోని గుడేబల్లూర్ సమీపంలో 167 జాతీయ రహదారి కృష్ణ చెక్ పోస్ట్,ఎన్ఎచ్ 150 చేగుంట చెక్ పోస్టులను గురువారం నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్,యాద్గిర్ జిల్లా కలెక్టర్ బి.సుశీల, ఎస్పీ జి.సంగీత ల సంయుక్తంగా సరిహద్దు చెక్ పోస్ట్ లను పరిశీలించి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని ఎక్సైజ్, రెవెన్యూ, పోలీస్,ఇతర అధికారులను ఆదేశించారు. తనిఖీల సమయంలో పోలీస్ , ఎక్సైజ్,ఇతర అధికారులు అందుబాటులో ఉంటూ విస్తృతంగా వాహనాలు తనీఖీలు చేసే సమయంలో తప్పకుండా వీడియో రికార్డ్ చేయ్యలన్నారు. పట్టు పడ్డ అక్రమ నగదు, మద్యం, బంగారం,ఇతర విలువైన వస్తువుల రవాణా జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ అరికట్టాలని సూచించారు. చెక్ పోస్ట దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇరు సరిహద్దు అదికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. చెక్ పోస్ట్ లలో ఉండె అధికారులకు , సిబ్బందికి తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో నారాయణ పేట డిఎస్పీ నల్లపు లింగయ్య,యాద్గిర్ డిఎస్పీ అరుణ్ కుమార్ కౌర్, సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి,తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, ఏఎస్ఐ సురేంద్ర బాబు, ఎక్సైజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారాపూరం చెంచుల జాతరలో తాగునీటి వసతి : డిప్యూటీ ఈఈ హేమలత



**లింగాల, మేజర్ న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతం లోని లింగాల మండలంలోని బౌ రాపూర్ చెంచు పెంటలో చెంచుల జాతరలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాగునీటి వసతికి చేపట్టినట్లు డిప్యూటీ ఈఈ హేమలత తెలిపారు. గురువారం బౌరాపురంను సందర్శించి నీటి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెంచుల ఆరాధ్య దైవం భ్రమరాంబిక, మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవానికి వివిధ చెంచు పెంటల నుండి పెద్ద ఎత్తున చెంచులు తరలివస్తారని వారికి ఎటువంటి నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భౌరమ్మను ఆడబిడ్డగా, మల్లికార్జునస్వామిని అల్లుడిగా భావించి నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా కళ్యాణం ఉత్సవంలో భాగంగా నేటి నుంచి 8 వరకు మూడు రోజులపాటు ఆర్డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేకంగా నీటి సరఫరాను మన్ననూరు నుంచి ట్యాంకర్ల ద్వారా బౌరాపురంకు సరఫరా చేయనున్న తదితరులు పాల్గొన్నాట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుసి ఏఈ బలరాం పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య
www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట, టౌన్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456